జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 15 నవంబర్ 2025 పేజీలు : 14





2 లో..

మత్తు పదార్థాలు యువత భవిష్యత్తుకు ముప్పు

## జలాశయాల గణన కార్యక్రమాన్ని అత్యంత
# జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):

నీటి భద్రతను మెరుగుపరిచి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సహకరించే "7 వ చిన్న తరహా నీటి వనరుల గణన అలాగే 2 వ జలాశయాల గణన" కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో "7 వ చిన్న తరహా సాగునీటి వనరుల గణన మరియు 2 వ జలాశయాల గణన కార్యక్రమం" పై ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న మైనర్ ఇరిగేషన్ వనరులు, కుంటలు, ఆనకట్టలు, అలాగే ఉపరితల నీటి పథకాలను గుర్తించి వాటి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, వాటి నీటి భద్రతను మెరుగు పరచడానికి వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి చేయాల్సిన నీటి వనరుల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొం దించేందుకు, అలాగే జాతీయస్థాయిలో డేటా బేస్ ను అభివృద్ధి చేసే నిమిత్తం నీటి వనరుల గణన చేపట్టడం జరుగుతున్నదని ఆమె వివరి ంచారు. ఇప్పటివరకు 1986 నుండి 6 సార్లు ఈ గణన చేయడం జరిగిందని, 2025- 26 సంవత్సరానికి సంబంధించి 7 వ గణన చేయాల్సి ఉందని చెప్పారు. ఇందుకుగాను నల్గొండ జిల్లాలో ఉన్న ...మిగతా 2లో



క్రమశిక్షణ,నిరంతర
## సాధనతో మంచి విజయాలు

తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం
సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ

2 లో..

## నేటి బాలలలే రేపటి భావి
# భారత నిర్మాతలు

బాలికల సర్వతో ముఖాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
బాలల దినోత్సవ సంబరాలలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, నవంబర్ 14,( ప్రజాజ్యోతి ):

నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని, బాలికల సర్వతోముఖాభివృద్ధికై ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లలో జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. మొట్టమొదటి స్వాతంత్ర భారత...మిగతా 2లో



2 లో..

## చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## భద్రత ఏర్పాట్లపై టెంపుల్ ఈవో సమీక్ష



యాదగిరిగుట్ట నవంబర్ 13(ప్రజా జ్యోతి)

:యాదగిరిగుట్ట టెంపుల్ ఈవో పోలీసు శాఖకు చెందిన ఏసీపీ, ఎస్.హెచ్.ఓ. ఇతర భద్రతా సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడు తూభక్తుల సేవే దేవస్థానం ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ఆల యానికి వచ్చ ప్రతి భక్తుడికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, శాంతి, భక్తి, సౌకర్యాలతో స్వామివారి దర్శనం పొందే వి ధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూ చించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లు, రద్దీ నియంత్రణ చర్యలు సక్రమంగా ఉం డేలా చూడాలని ఆదేశించారు.ఆలయంలో బ్యాగేజ్ స్కానర్లు, వాహనాల తనిఖీ వ్యవస్థల ఏర్పాటు పై కూడా చర్చించి, ఆలయ భద్రతకు సంబంధించిన ప్రధాన అంశాలను తక్షణమే పరిష్కరించాలని సీఎస్ఓ, స్థానిక పోలీస్ అధికారులకు సూచించారు.లైటింగ్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని, ఏదైనా లోపం ఉంటే వెంటనే మరమ్మతు చేసి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు, తద్వారా రాత్రి సమయంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేలా చూడాలని సూచించారు.ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మత్తు పదార్థాలు యువత భవిష్యత్తుకు ముప్పు

### ఘంజాయి మత్తు యువ భవిష్యత్తుకు విషం

### గంజాయి అవగాహన సదస్సులో విద్యార్థులకు సూచనలు చేసిన దేవరకొండ ఏ.ఎస్.పి మౌనిక

**కొండ మల్లేపల్లి, నవంబర్ 14, ( ప్రజా జ్యోతి):**

మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్‌లో గల మాంగల్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం దేవరకొండ ఏ.ఎస్.పి మౌనిక ఐ.పీ.స్ ఆధ్వర్యంలో గంజాయి మరియు మత్తు పదార్థాల విషయమై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో మత్తు వ్యసనాలు పెరుగుతున్న నేపథ్యంలో యువతకు, విద్యార్థులకు ఈ సదస్సు ద్వారా హెచ్చరికలు, సూచనలు అందించారు.ఎస్పీ మౌనిక మాట్లాడుతూ“విద్యార్థులే కుటుంబాలకు, సమాజానికి భవిష్యత్తు పునాది. ఇలాంటి చెడు వ్యసనాలు జీవితాన్ని చెడగొట్టి చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడానికి క్రమశిక్షణతో ముందుకు సాగండి” అని సూచించారు.యువతలో గంజాయి వ్యసనం పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.మీ పరిసరాల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు బానిసై ఉన్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని ప్రజలను నమ్మబలికారు.కార్యక్రమంలో మల్లెపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఇన్స్పెక్టర్ అజ్మీర రమేష్ మల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు మల్లేపల్లి పోలీస్ శాఖ,, ఉపాధ్యాయులు, నాగార్జున స్కూల్ జెడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నిరంతర సాధనతో మంచి విజయాలు

### తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ

**గరిడేపల్లి,నవంబర్ 14(ప్రజా జ్యోతి) :**

క్రమశిక్షణ,నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి కేంద్రంలోని జిల్లా కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థులతో గడిపారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులతో కలిసి ఆయనను స్మరించడం జరిగినది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి అభివృద్ధి చెందిన శాంతియుత సమాజం పురోగతి చెందిన భారతదేశం కోసం ఎందరో మహానుభావులు కృషి చేశారని కానీ భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దాంతో పాటు బాలల విద్య వికాసం హక్కుల కోసం ఎంతగానో కృషి చేసి చాచా నెహ్రు గా ప్రసిద్ధి చెందారని అన్నారు. మహానుభావుల కలలను, ఆశయాలను నెరవేర్చాల్సి బాధ్యత నేటి భావి భారత పౌరులపై ఉన్నదని అన్నారు. విద్యార్థులు, యువత ఎవరు కూడా చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో నడిచి క్రమశిక్షణతో, నిరంతరం సాధన చేసి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఆకాంక్షించారు.తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని, అంతేకాకుండా తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానమని వారిని ఎల్లవేళలా గౌరవించాలని అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, గరిడేపల్లి ఎస్సై నరేష్, మండల విద్యాధికారి ఛత్రు నాయక్,పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీసు సిబ్బంది, పాఠశాల బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలలే రేపటి భావి భారత నిర్మాతలు

### బాలికల సర్వతో ముఖాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### బాలల దినోత్సవ సంబరాలలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

(మొదటి పేజీ తరువాయి)

పధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. విద్యార్థినులకు మిఠాయి చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్మషం లేని



మనస్తత్వం బాలల సొంతమన్నారు. బాలలకు విద్యతో పాటు నైతిక విలువలు, ఉత్తమ క్రమశిక్షణ నేర్పినప్పుడే వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది అన్నారు. ఉపాధ్యాయులు ఆ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని అట్టడుగు వర్గాల నుండి చదువు కోసం సుదూర తీరాలలో ఉన్న గురుకులాల్లో కేజీబీవీలు చేరిన బాలికల సంరక్షణ బాధ్యతలు



ఉపాధ్యాయులు గురుతర బాధ్యతగా నిర్వహించాలన్నారు. బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదివి స్వయం సమృద్ధి సాధించాలన్నారు. కనీసం గ్రాడ్యుయేషన్ పూర్తయ్యే వరకు వివాహాలు చేసుకోకుండా చదువులపై కెరియర్ పై దృష్టి సారించాలన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా మంజూరైన సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ) నిధులతో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. త్వరలోనే కార్యరూపం దాల్చి పనులు ప్రారంభమవు తాయని అన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో వంటగది స్టాక్ రూమును పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ ను కోరారు. బాలికలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్.దస్రు, ఎంపీడీవో అలివేలు మంగమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్, గురుకుల ప్రిన్సిపాల్ కవిత, కస్తూర్బా ప్రత్యేక అధికారిణి కవిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జలాశయాల గణన కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

చిన్నతరహా నీటిపారుదల పథకాలు, తుంపర్ల సేద్యం, బిందు సేద్యం, ఉపరితల జల పథకాలు, మధ్యతరహ గొట్టపు బావులు , ఉపరితల నీటి షెడ్యూల్ పథకాలను, నిలువ నీటి పథకాలను, చెరువులు, ఇతర పథకాలను లెక్కించడంతోపాటు, రెండవ జలాశయాల గణన లో భాగంగా జలాశయాలను గణన చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. దీని ద్వారా ప్రస్తుతం మైనర్ ఇరిగేషన్ వనరుల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ గణన ఉపయోగపడుతుందని, అంతేకాక ఓనరులను పునరుద్ధరించడానికి ఉపయోగపడుతుందని, అందువల్ల వనరుల పునరుద్ధరణ, రైతులకు నీటి భద్రతతో పాటు,నీటి వాడకం సామర్థ్యం పెరిగితే వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని గణన కార్యక్రమాన్ని పూర్తి అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఇన్చార్జి సిపిఓ, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్రారెడ్డి, ఎలక్ట్రిసిటీ అధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. రోజుకు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించాలని, సోషల్ మీడియా మొబైల్ ఫోన్ ఇంస్టాగ్రామ్ ల వినియోగాన్ని పరిమితం చేయాలని, పుస్తక పఠనం ద్వారా నైపుణ్యాభివృద్ధి ఉన్నత లక్ష్యాలు నిర్ణయించి వాటిని సాధించే దిశగా ప్రతిరోజు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే తక్కువ కాదని, భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు. చదువుకుంటే డాక్టర్లు, కలెక్టర్లుగా, తయారు కావచ్చని, మనసులో ఏది బలంగా అనుకుంటే ఆ విధంగా తయారవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి. సి డబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణ, చైల్డ్ వెల్ఫేర్ సంస్థ నాగ సేన రెడ్డి, డి సి పి ఓ గణేష్, సరిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్



భువనగిరి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో జూబ్లీహిల్స్, ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు,చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు కార్యకర్తలు,అభిమానులు విజయోత్సవ సంబరాలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,అందరు కలిసి, బాణాసంచా కాల్చి ఒకరికొకరు మిఠాయి తినిపించుకొని సంబరాలు చేసుకోవడం జరిగిందని అన్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నిన, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని రానున్న గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించ బోతుందని జ్యోత్సం చెప్పారు. అలాగే డిసిసి కార్యదర్శి మజహర్ ర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అక్కడ ప్రచారం నిర్వహించి మైనార్టీలను ఏకం చేయడం జరిగిందని నవీన్ యాదవ్ గెలుపు కారణానికి ప్రధాన కారణం మైనార్టీలను వారికి ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమెటీ చైర్మన్ రేఖ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారు

## నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్ బీ డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్



**తుంగతుర్తి, నవంబర్ 14,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞత తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు యువకుడైన నవీన్ యాదవ్ ను గెలిపించారని అన్నారు. అబద్దాలు, అవాస్తవాలు, విష ప్రచారాలు చేసిన పార్టీలకు జూబ్లీహిల్స్ ఓటర్లు కర్రు కాల్చి వాత పెట్టారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కార్యదర్శతకు ఈ ఫలితం ఒక రెఫరండంగా నిలిచిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మేము ఇన్చార్జిలుగా వ్యవహరించిన డివిజన్ లో మంచి మెజార్టీ కాంగ్రెస్ కు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కార్యకర్తల కృషి తుంగతుర్తి నియోజకవర్గ నాయకుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విజయమని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సానుభూతిపరులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనకు పట్టం కట్టి వారికి మరింత బలం చేకూర్చాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు రేగటి రవి, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,దాసరి శ్రీను తదితరులు ఉన్నారు.

# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణ కేంద్రంలోని 4వ వార్డు రామకోటి తండా లో చార్లెట్ అనాథ ఆశ్రమం నందు బాలల దినోత్సవం సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,పిల్లలకు స్విట్స్ పంచ్చిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం దుర్గం కరుణశ్రీ ఆశ్రమం పిల్లలకు ప్యాడ్స్,కంపాక్స్ బాక్స్ లు పంపిణి చేసి,వారు మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం




నవంబర్ 14 న జరుపుకుంటారననీ,పిల్లల హక్కులు,విద్య మరియు వారి సంక్షేమంపై అవగాహన పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం,జవహర్‌లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14న జన్మించిన నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధాని అనీ,పిల్లలంటే ఆయనకు చాలా ఇష్టం అనీ,దేశ భవిష్యత్తుగా పిల్లలను భావించేవారనీ "నేటి బాలలే రేపటి పౌరులుగా"వారు అభివర్ణించేవారననీ అందువల్ల ఆయనను ముద్దుగా "చాచా నెహ్రూ" అని కూడా పిలిచేవారనీ అన్నారు.ఈ సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు మీరు బాగా చదువుకొని గొప్పవారు కావాలని అన్నారు. నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించి,వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి చేసి ఇంకా ఎన్నో చారిటి కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రజలకు అందిస్తూ సేవా చేస్తున్నా చార్లెట్ ఆశ్రమం నిర్వాహకులు జాటోత్ డేవిడ్ రాజు - రంగమ్మ లను శాలువా,మెమంటోతో ఫౌండేషన్ తరుపున ఘనంగా సత్కరించి అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుకు నిదర్శనం ఈ విజయం

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌బీ చింతకుంట్ల వెంకన్న

**తుంగతుర్తి, నవంబర్ 14,(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కు జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం గట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధికార ప్రతిపక్ష పార్టీ నాయకుడు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో విమర్శలు చేశారని ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన తీర్పుతో టిఆర్ఎస్ పార్టీ నాయకులకు చెంప దెబ్బ లాంటిది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి జూబ్లీహిల్స్ ప్రజలు స్పష్టమైనటువంటి తీర్పు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు .రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు. గృహాలకు 200 యూనిట్లు ఉచితం, మహిళలకు బ్యాంకు రుణాలు,తదితర ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.దీంతో ప్రజలు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి అధికార పార్టీ అభ్యర్థికి ఓటర్లు 25,000 అత్యధిక ఓట్లతో భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకుని తమ వైఖరిని మార్చుకోవాలన్నారు.



# మహిళల సమగ్రాభివృద్ధి కై ఐద్వా నిరంతర కృషి

**మునగాల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):**

మహిళల అభ్యున్నతికోసం విభిన్న రూపాల్లో నిరంతరం కృషిచేస్తున్న సంఘం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) అని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి పేర్కొన్నారు. 2026 జనవరి లోహైదరాబాద్ నందు జరగబోయే ఐద్వా అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మునగాల మండలం, నరసింహులగూడెంలో గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రం అందజేస్తూ, అలాగే భవిష్యత్ ఉద్యమ అవసరాలకు నిధి సేకరణ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిఘటించకపోవడం వల్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతి చేసుకునే వస్తువులపై 50% సుంఖాలు పెంచుతూ పోవడం వల్ల ప్రతి కుటుంబం, ప్రధానంగా మహిళలు, పిల్లలపై ప్రతికూల ప్రభావం పడనున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సుంఖాల భారాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాల్లోకి రావాలని ఈ సందర్భంగా అవగాహన కలిగిస్తూ గ్రామంలో వారు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వాలు ఆర్థిక బారాలు మోపినప్పుడల్లా మహిళలే తమ ఆరోగ్యాన్ని పక్కకుబెట్టి పొదుపు చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక, ఆర్థిక సమస్యలపై మహిళలు నడుంబిగించాలని, పోరాడితేనే ఏదైనా సాధించుకోగలమని, మహిళలపై రోజూ జరుగుతున్న రకరకాల హింసాత్మక ఘటనలకు మత్తుపధార్థాలు, గంజాయి అమ్మకాలు గల్లీ, గల్లీ కి విస్తరంచకుండా మహిళలు ఎక్కడికక్కడ అడ్డుకుంటూ ఉండాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విమలమ్మ, ఎల్లమ్మ, ఈదమ్మ, నాగమణి, దుర్గ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ విజయం కోదాడలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**కోదాడ టౌన్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించిన సందర్భంగా, కోదాడ పట్టణంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ బాగ్దాద్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి తరలివచ్చి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ బాగ్దాద్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమని అన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా



నాయకులు కాంపాటి శ్రీను, పిడతల శ్రీను, ఖాజా గౌడ్, గంధం పాండు, ఖూక్య టింకు బాబు, ముస్తఫా, రాంబాబు, సంజీవ్, జానీ, ప్రవీణ్, కత్తి సైదులు, కారుమంచి శ్రీను, గంధం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ భవన్ లో ఘనంగా నెహ్రూ జయంతి

**కోదాడ టౌన్,నవంబర్ 14 (ప్రజా జ్యోతి):**

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ నాయకులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. పిల్లలు అంటే నెహ్రూ కు ఎంతో ఇష్టమని బాలల భవిష్యత్తుపై ఆయనకు ప్రత్యేక శ్రద్ధ ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రగతికి నెహ్రూ అందించిన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల



విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, రాష్ట్ర సభ్యులు పొట్ట జగన్మోహన్ రావు, జిల్లా సభ్యులు విద్యాసాగర్ రావు, పందిరి రఘువర ప్రసాద్, తమ్మనబోయిన వీరబాబు, చిన్న వీరారెడ్డి, ఎస్ దాని, షంబయ్య, బాలేమియా తదితరులు పాల్గొన్నారు.

# సాయి గాయత్రిలో స్వపరిపాలన దినోత్సవం

**మునగాల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):**

స్వతంత్ర భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థు లే ఉపాధ్యాయులుగా మారి వారి సహ విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన తర్వాత సమావేశం ఏర్పాటు చేసి వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో మరియు ఎంపీఓ హాజరై అబాకస పరీక్షలో విద్యార్థినీ విద్యార్థులలో చక్కని ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. అదేవిధంగా స్వపరిపాలన దినోత్సవంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు భావి భారత



పౌరులను చక్కని విద్యను అభ్యసించి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే నాయకత్వ లక్షణాలు నేర్చుకొని దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి చెందేటట్లుగా ముందుకు నడపాలని విద్యార్థులను ఆశీర్వదించారు .ఈ సందర్భంగా నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన జన్మ దినోత్సవ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి పిలవగానే విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదించినందుకు ఎంపీడీవో, ఎంపీఓ లను పాఠశాల చైర్పర్సన్ ఉషారాణి మరియు ప్రిన్సిపాల్ శంకర్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా బాలల దినోత్సవం: విద్యార్థులు టీచర్లుగా మారి పాఠాలు

కోదాడ టౌన్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):

? భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, గర్ల్స్ జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకటనారాయణ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల ఆవరణలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులు ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయినీలుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. అంతేకాక, పలువురు విద్యార్థినులు విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డీఈఓ, ఎంపీ, ఎమ్మెల్యే వంటి ప్రముఖుల వేషధారణలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, క్యాంపస్ ఇంచార్జ్ రాయుడు, ఉపాధ్యాయులు కన్నయ్య, రవీందర్ నాయక్, విజయ్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# పీజీ సెకండ్ సెమిస్టర్ ఫలితాలలో జాగృతి పీజీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**భువనగిరి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి)**

ఎంజీ యూనివర్సిటీ నిన్న ప్రకటించిన పీజీ సెకండ్ సెమిస్టర్,ఫలితాలలో పట్టణం లోని స్థానిక జాగృతి డిగ్రీ మరియు,పిజి కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.ఇట్టి ఫలితాలలో ఎం ఎస్సి



(ఆర్గానిక్ కెమిస్ట్రీ)విభాగంలో జయంతి(%ుచీూ%:4 01624503006)9.75జి పి ఏ,ఎన్ భాను శ్రీ 40162 4503 020 9.33 జి పి ఏ లతో,యూనివర్సిటీ టాప్పర్స్ గా నిలిచారు. అదేవిధంగా,ఎం.అనుష 9.17 పి కావ్య 9.17,సిహెచ్ తేజశ్రీ 9.17,ఎన్,మానస 9.08 జి,నందిని 9.00ఎం ఎస్సి (ఆర్గానిక్ కెమిస్ట్రీ)విభాగంలో మరియు,బి కీర్తన ఎం.కామ్ 9జి పి ఏ,ఎస్ సోనీ ఎం.కామ్ 9జి పి ఏ ఎం.కామ్ విభాగాలలో ఉత్తమ ఫలితాలుసాధించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అధినందన సభలో జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మరియు ప్రిన్సిపల్ మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు పీజీ,స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నదుకు గర్వంగా ఉందని ఇదే విధంగా ప్రతి,విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు సూర్య నారాయణ రెడ్డి గోల్డ్ మెడల్స్ అందజేశారు.పలు సూచనలు చేసారు.బ్యాక్ లాగ్ మరియు బెటర్,మెంట్ లేకుండా ప్రతి ఒక్క విద్యార్థి కూడా గోల్డ్ మెడల్స్ సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ మణిపాల్ రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్,నవీన్ కెమిస్ట్రీ డిపార్టుమెంటు హెచ్ ఒ డి బి.ఎల్మ రెడ్డి, పీజీ ఇంచార్జి బి.సుధాకిశోరి,అధ్యాపకులు ఎం,మహేష్,ఈ.ప్రవీణ్ వెంకటరమ ణ,వెంకటేష్,సోనీ శ్రావణి,శైలేష్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

**ఆలేరు, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ,మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ఎర్ర లక్ష్మీ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాద వాతావరణం లో విద్యను అందించాలని, స్వేచ్ఛతో కూడిన బాల్యం వారికి కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి యోగా పోటీలలో స్థానం పొంది మెడల్స్ సాధించిన విద్యార్థులకు పద్మశ్రీ సుదర్శన్ తన సొంత ఖర్చులతో స్కూల్ బ్యాగులను అందించారు. ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయుడు ఎండి సయ్యద్ , ఉపాధ్యాయురాలు యం.అఖిల, డి. భబిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి. సరిత ,అంగన్వాడీ టీచర్ రాజమణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్నారై రవి జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్,నవంబర్ 14 (ప్రజా జ్యోతి):**

ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు.. అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన బెల్లంకొండ రవి జన్మదిన వేడుకలను ఆయన అభిమాన యువత శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విలాసవంతమైన పార్టీలకు దూరంగా%ా% కోదాడలోని శనగల అనాధాశ్రమంలో దివ్యాంగులకు,అనాథల మధ్య ఎన్నారై రవి తో కేక్ కట్ చేయించారు. అనంతరం చిన్నారులకు భోజనం ఏర్పాటు చేసి రవి స్వయంగా వడ్డించారు. చిన్నారులతో సరదాగా గడిపారు. అమెరికాలో ఉంటున్నప్పటికీ పుట్టిన ప్రాంతంపై అభిమానంతో ఎన్ఆర్ఐ రవి ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను సైతం నిర్వహించడం అభినందనీయమని పలువురు ఆయనను అభినందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలలో నూతన దేవాలయ నిర్మాణాలకు లక్షల రూపాయల ను విరాళం ఇచ్చారని తెలిపారు. వివిధ పార్టీ నేతలు రవికి సోషల్ మీడియా వేదికగా సైతం అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉయ్యాల వీరయ్య, మట్టపల్లి నరేష్, వేణు, సైదులు, మనీ, కిట్టు, మట్టపల్లి శ్రీను ,మండవ శ్రీను, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సన్ షైన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**చండూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో శుక్రవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఫ్యాన్సీ డ్రెస్సులతో కార్యక్రమంలో అలరించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహ్లాద పరిచారు ఇట్టి కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు కరస్పాండెంట్ కోడి వెంకన్న బహుమతులను అందజేసి అభినందించారు. వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తుగా ఉంటారు కాబట్టి క్రమశిక్షణతో మంచి నడవడికతో తల్లిదండ్రులకు పాఠశాలకు అదేవిధంగా భారతదేశానికి కూడా మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపాల్ రవికాంత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం



**కొండ మల్లేపల్లి, నవంబర్ 14,(ప్రజాజ్యోతి):**

జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మల్లేపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు భారీగా చేరి టపాసులు కాలుస్తూ, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ, "నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ ప్రజల గుండెల్లో మరోసారి చోటు సంపాదించింది. వచ్చే ఐదేళ్లు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు సేవలు అందిస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మల్లేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీదే విజయం



**మునగాల అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):%-**

%జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్లతో గెలుపొందిన సందర్భంగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణపవరం క్రాస్ రోడ్ లో బాణసంచాలు పేల్చుతూ స్వీట్లు పంచుతూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓట్లు వేసి గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బడుగు బలహీన వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రజలు నమ్ముతున్నా రాని,రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీది విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, అమరగాని మట్టయ్య, కాలే సామిల్ ,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిలేపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఈద రావు ,చింతకాయల నాగరాజు, పాష , కోట ప్రవీణ్ పాల్గొన్నారు.

# నాంపల్లిలో ఎన్డిఏ విజయోత్సవ సంబరాలు



నాంపల్లి,నవంబర్,14(ప్రజా జ్యోతి):బీహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వం భారీ విజయం సాధించినందుకు మండల కేంద్రంలోని శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణి చేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకే బీహార్ ప్రజలు ఎన్డీఏ కి పట్టాం కట్టారని తెలిపారు .ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,నాయకులు కామిశెట్టి శ్రీనివాస్, నాంపల్లి శంకర్, కర్నాటి సాంబశివ, పొలగోని నాగరాజు, సుంకరి శంకర్ గౌడ్, నాంపల్లి శివ, ధరమ్ సింగ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వానికి అండగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదములు

**కొండ మల్లేపల్లి, నవంబర్ 14, ( ప్రజా జ్యోతి):**



పట్టణంలో స్థానికంగా ఉన్న కార్యాలయంలో సురేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనపై పూర్తి నమ్మకం తో ఉన్నారు అనేదానికి నిదర్శనం నేడు ప్రకటించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు అని తెలిపారు. అదేవిదంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరో పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది అని దిమావ్యక్తం చేశారు. అదేవిదంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారు ఇంచార్జి గా వ్యవరించిన రెహమాత్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వేసిన ప్రజలకు,కాంగ్రెస్ కార్యకర్తలకు మరియు అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కష్టపడి పని చేసిన దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు వారికీ సంపూర్ణ సహకారం అందించిన రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 14, (ప్రజాజ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. పటాకులు కాల్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రెండేళ్లు అవుతున్న సందర్భంగా చేసిన అభివృద్ధి, ప్రజా పాలన ను ప్రజలు ఆదరించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను చూసి ప్రజలు నవీన్ యాదవ్ ను గెలిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, జిల్లా సీనియర్ నాయకుడు కుక్కల నరసింహ, నాయకులు పానుగోతు బాలు నాయక్, చిలువేరు శంకర్, ఉప్పల నాగరాజు, సుర్వి ముత్యాలు, సింగం కృష్ణ, అందే నరేష్, చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు, అబ్బన గోని వంశీ యాదవ్, అంతటి స్వామి గౌడ్, రేవలపల్లి గోపాల్ , ముస్తఫా ఖాన్, వెంకటయ్య, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

**ఆలేరు,నవంబర్ 14 ,(ప్రజా జ్యోతి)**



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలవడంతో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ జూబ్లీహిల్స్ ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం గుర్తుంచుకొని సంబరాలు ముందుగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మురళి, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళి, వెంకటేష్, తిరుపతి, మార్క్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు రాజకీయంగా ఎదగాలి

### -బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి

### పలు వార్డుల్లో నూతన మహిళా కమిటీల ఏర్పాటు

**మిర్యాలగూడ, నవంబర్ 14,( ప్రజాజ్యోతి ):**



రాజకీయరంగం లోకి మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున చేరి,ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో పట్టణ కో కన్వీనర్ భూతరాజు లలిత తో కలిసి ఆ పార్టీ మహిళ విభాగం కమిటీలను ఏర్పాటు చేశారు. 29వ వార్డు అధ్యక్షురాలుగా మచ్చ మంజుల, 30 వ వార్డు అధ్యక్షురాలుగా ఆలేటి అంజిత లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష భేటీ పెట్టి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బీసీ అభ్యర్థులకు తమ బీసీ రాజ్యాధికార సమితి నుండి సంపూర్ణ మద్దతు అందిస్తామన్నారు. ఇప్పటికైనా బీసీలు మేల్కొని బీసీలంతా ఏకమై పోటీ చేసే బీసీ అభ్యర్థుల విజయం కోసం సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు... హాలియా కాంగ్రెస్ సంబరాలు

**హాలియా,నవంబర్14(ప్రజా జ్యోతి)**



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హాలియా పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రెండేళ్లు అవుతున్న సందర్భంగా చేసిన అభివృద్ధి,ప్రజా పాలన ను జూబ్లీహిల్స్ ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను చూసి ప్రజలు నవీన్ యాదవ్ ను గెలిపించారని తెలిపారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఇంచార్జ్ వహించిన డివిజన్ పరిధిలో అత్యధిక మెజార్టీ రావడం సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మిట్టపల్లి వాసులు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,పాండు నాయక్, తక్కెళ్ళపల్లి సైదులు,నకిరేకంటి సైదులు మాదిగ,కర్రెద్ద నరసింహ, రంజిత్,గోవర్ధన్,నగేష్,అరవింద్, మహేష్,శేఖర్,లింగారెడ్డి,కోటేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే లక్ష్యాన్ని సాధించవచ్చు

**హాలియా,నవంబర్14(ప్రజా జ్యోతి) :**

క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాన్ని విద్యార్థులు సాధించవచ్చని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాఠశాల విద్యార్థులకు ఆటలు పోటీలు,క్విజ్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ప్రతి విద్యార్థి లక్షణాలు ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని సూచించారు. అంతకుముందు పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహాచారి, రవీంద్ర చారి,కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్,సంధ్య,ఉమారెడ్డి,వినోద, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# భవిత పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**భువనగిరి,నవంబర్ 14**

(ప్రజాజ్యోతి)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా,ప్రధాన న్యాయమూర్తి జయరాజు వారి సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి,మాధవి లత ఈరోజు బాలల దినోత్సవం పురస్కరిం చుకొని భువనగిరి పట్టణంలోని భవిత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భవిత పాఠశాలలో,బాల బాలికల తల్లి దండ్రులతో ముఖాముఖి జరిపి బాల బాలికలకు ఉన్న వైకల్యం,వారికి యు.డి.ఐ.డి ధృవీకరణ నమోదు అంశాలుఅడిగి తెలుసుకున్నారు. వారి అర్హతను బట్టి సంబంధిత ప్రభుత్వ శాఖలను తల్లి తండ్రులు సంప్రదించి వారికి ప్రభుత్వ పథకాలు,అందేటట్లు చూడాలని, దీనిపై సంబంధిత శాఖలకు న్యాయ సేవా సంస్థ కూడా నివేదిక పంపించ నున్నట్లు తెలియజే శారు.బాల బాలిక లకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ టీచర్ రవీందర్ రెడ్డి ,బాల బాలికలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

### ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నాంపల్లి,నవంబర్ ,14(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను విద్యార్థులకు సూచించారు. మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులందరూ మంచి లక్ష్యాలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాలను పిల్లలకు వివరించారు. ప్రపంచంలో ఉత్తమ శక్తిగా ఎదిగే అవకాశం మన దేశానికే ఉందని



అన్నారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలను విద్యార్థుల అలవర్చుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో, దేశ పురోగాభివృద్ధిలో బాలలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాలల దినోత్సవాన్ని పిల్లల హక్కులు, సంక్షేమం మరియు విద్యను ప్రోత్సహించడానికి అంకితం చేయబడిందని తెలిపారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, డాన్స్ మాస్టర్ తరుణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు పై హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ లు



**భువనగిరి,నవంబర్ 14 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ ప్రధాన కార్యదర్శి టిపిసిసి మైనార్టీ విభాగం బాణాసంచా కాల్చి ఒకరికొకరు మిఠాయి తినిపించుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో విజయాన్ని సాధించిన,నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినం దనలు తెలిపారు అలాగే తెలంగాణ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశ నిర్దేశకత్వంలో,జూబ్లీ హిల్స్ ప్రజల విశ్వాసం ఫలితంగా ఈ అద్భుతమైన విజయం సాధించ బడింది.నవీన్ యాదవ్,నాయకత్వంలో జూబ్లీ హిల్స్ వేగవంతమైన అభివృద్ధి,ఆధునిక మౌలిక సదుపా యాలు,సమగ్ర అభివృద్ధి,ప్రతి నివాసికి అవకాశాలు కల్పించే మోడల్ నియోజకవర్గంగా మారబో తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**అనంతగిరి ,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**

అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు "కోహ" సాఫ్ట్ వేర్ పై వెబ్ నార్ నిర్వహించారు రీసోర్స్ పర్సన్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థ లైబ్రేరియన్ డాక్టర్ ఎం పాండురంగస్వామి వ్యవహరించారు దీనిలో భాగంగా 20వ తేదీ వరకు క్విజ్, వకృత్వ, వ్యాసరచన, చిత్రకళ లాంటి అంశాలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ టి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయం దొరికినప్పుడు గ్రంథ పఠనం చేయాలన్నారు మన వారసత్వ, చారిత్రక ఆధారాలకు గ్రంథ పఠనం ద్వారా పొందగలమన్నారు ఆన్లైన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాల్లో ఇతర ప్రాంతాల వారు కూడా పాల్గొనవచ్చు అన్నారు ఈ కార్యక్రమాన్ని కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ సాయి ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు

**చౌటుప్పల్, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి ) :**



నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్, శ్రీ ఆది మహా విష్ణు దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, రైల్వే డిగ్రీ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్ పులనకంటి మోహన్ రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవం కేవలం పండగే కాదని బాలల భవిష్యత్తును గుర్తుచేసే కార్యక్రమం అన్నారు. అనంతరం సిఐ మన్మధకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలన్నారు. అంతకుముందు సీఐ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనము అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసుకున్న నాయకులు



**మోత్కూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలోజూబ్లీహిల్స్ లో బిసి బిడ్డ విజయం సాధించిన సందర్భంగా స్వీట్ల పంపిణీ చేసుకున్న జేఏసీ నాయకులు ఈ సందర్భంగా నాయకులు, మాట్లాడుతూ రేపు రానున్న స్థానిక ఇకముందు రానున్నఅసెంబ్లీ ఎలక్షన్లో ఎక్కువ ఓట్ బ్యాంకు ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని ప్రధాన పార్టీలకు తెలియజేయడం జరిగింది తక్కువ శాతం ఉన్న వాళ్ళకి ప్రాధాన్యత ఇస్తే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వని పార్టీలను త్వరలో తెలంగాణలో బహిష్కరిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, అవిశెట్టి అవిలుమలు కలిమెల నరసయ్య, బుర్ర శీను, సూద గాని యాదగిరి, ఎడ్ల నరేష్, మెంట నాగేష్, బీసు మధు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా 72వ సహకార వారోత్సవం

**మోత్కూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోనీ రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ మోత్కూర్ ఆధ్వర్యంలో సంఘ ఆవరణంలో 72వ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సంఘ అధ్యక్షులు, పేలపూడి వెంకటేశ్వర్లు, సహకార జెండాను ఎగురవేశారు, ఇట్టి కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు గుర్రం లక్ష్మీ



నరసింహ రెడ్డి, పురుగుల మల్లయ్య, తాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ ఐలయ్య కార్పోతుల ముత్తయ్య, సంఘ కార్యదర్శి, కే వరలక్ష్మి, సిబ్బంది పీ నరహరి, జే సురేష్, మరియు సంఘ సభ్యులు రైతులు తదితరులు, పాల్గొన్నారు అనంతరం సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ను(ఏఎంసి) సందర్శించారు రైతులకు కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటామని రైతులు నాణ్యత ప్రమాణాలకు లోబడి తమ ధాన్యాన్ని కేంద్రంలో తీసుకువచ్చి ప్రభుత్వం అందించు మద్దతు ధరను పొందాలని తెలిపారు.

# మధ్యాహ్నం భోజనంలో నాణ్యతను పాటించాలి



చౌటుప్పల్, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి ) : పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చౌటుప్పల్ ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్ తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణంలో కలియ తిరుగుతూ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాల వంట గది లోని సరుకులు తో పాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొవాలని, పాత్రలను శుభ్రపరచుకొని జాగ్రత్తగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎంపీడీవో వెంట కొయ్యలగూడెం పంచాయతీ కార్యదర్శి మారం జలంధర్ రెడ్డి, తుఫ్రాన్ పేట్ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఉన్నారు.

# పాఠశాలలో మధ్యాహ్న భోజనాలు ఆకస్మిక తనిఖీ

**అనంతగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**



మండల పరిధిలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో హరి సింగ్ శుక్రవారం సందర్శించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను,విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యతతో కూడిన వంటలు చేసి పెట్టాలని వంట మనుషులకు,ఉపాధ్యాయులకు సూచించారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి ) : బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం చౌటుప్పల్ పట్టణం లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవంలో భాగంగా పాఠశాలలో స్వపరిపాలనదినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యేగా సాహిత్ రెడ్డి ,పాఠశాల ప్రిన్సిపల్ గా పి ధర్మజ, చైర్మన్ గా అక్షిత్ వ్యవహరించారు. ప్రతిభ చాటుకున్న విద్యార్థులకు పాఠశాల చైర్ పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి డైరెక్టర్ ఎస్ లక్ష్మి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




# నవీన్ యాదవ్ గెలుపుతో అంబరాన్ని అంటిన కాంగ్రెస్ నాయకుల సంబరాలు



మోత్కూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం లో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా మోత్కూరు లో సంబరాలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా మోత్కూర్ పట్టణ కేంద్రం లో పోతాయి గడ్డ చౌరస్తా లో జిల్లా ఉపాధ్యక్షులు, పైల సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గుండగోని రామచంద్ర గౌడ్, ఆధ్వర్యంలో భాణసంచాలు కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవాలు జరిపారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జయ పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14(ప్రజాజ్యోతి):భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ పాఠశాల నందు బాలల దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయ చిన్నారులు జాతీయ నాయకులు,దేవతామూర్తుల అవతారాలతో తయారై వేడుకలకు వన్నె తెచ్చారు. చాచా నెహ్రూ భరతమాత మరియు తెలంగాణ తల్లి రూపాలు వేడుకకు ఆకర్షణగా నిలిచాయి. బాలా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ ,బింగి జ్యోతి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

## ఆటపాటలతో అలరించిన రోజ్ బడ్స్ విద్యార్థులు



చౌటుప్పల్ నవంబర్ 14 ( ప్రజా జ్యోతి ) రోజ్ బడ్స్ పాఠశాల ఆధ్వర్యంలోదామెర లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో బాల దినోత్సవ వేడుకలను ఘన ఘన నిర్వహించారు. మొదటగా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ జానీ బేగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానీ బేగం బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులు కలెక్టర్లు, డీఈవో, ఎంఈవో, సైనికుల వేషధారణలతో అలరించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రేస్ వ్యాల్యూస్ ఐడియల్ స్కూల్లోఘనంగా బాలల దినోత్సవం

కోదాడ టౌన్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి):

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని గ్రేస్ వ్యాలీస్ ఐడియల్ స్కూల్ లో భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు పాఠశాల ప్రిన్సిపల్ సైమునా మైమునా బషీద్ పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. విద్యార్థినులు




ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయినీలుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. అంతేకాక, పలువురు విద్యార్థినులు విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డీఈఓ, ఎంపీ, ఎమ్మెల్యే వంటి ప్రముఖుల వేషధారణలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.....




మోతె నవంబర్ 14( ప్రజా జ్యోతి ):

మండల పరిధిలోని హైదరాబాద్ ఆఫీస్ కూలర్ బాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే పలు వేషాధరణతో ఉపాధ్యాయులను, ఎమ్మెల్యేలను తలపించే విధంగా వేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇండ్ల ధర మూర్తి, కరస్పాండెంట్ గుండ్ల నాగేశ్వరరావు, డైరెక్టర్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా సాంప్రదాయ వస్త్రాలంకరణలో విద్యార్థులు.




నాగారం,నవంబర్ 14 ప్రజా జ్యోతి.

ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ లో భాగంగా పీఎం శ్రీ పూల గడ్డ పస్తాల ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు హర్యానా రాష్ట్ర సంప్రదాయ పిండి వంటకాలను తయారుచేసి సంస్కృతి సంప్రదాయ వస్త్రాలంకరణలో అలరించారు. విద్యార్థులతోపాటు మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, ఫణిగిరి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.సునీత హర్యానా సాంప్రదాయ వస్త్రాలను ధరించారు. ఈ కార్యక్రమంలో నాగారం కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ అనంతగుప్త,ఏ.ఏ.పీ.సీ చైర్మన్ కేతమ్మ, చక్రధర్,రాము,రాజశేఖర్, సిఆర్పి స్వామి గౌడ్,అనూష, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులు సీజ్

వలిగొండ నవంబర్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మూసి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలించి డంపులు చేసిన ఇసుక డంపులను శుక్రవారం స్థానిక పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగరాజుపల్లిలోని మూసి వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా లింగరాజుపల్లి చెందిన బోడిగ నవీన్, బోడిగ అశోక్ అని వ్యక్తులు రాత్రివేళల్లో ఇసుకను అక్రమంగా తరలించి అక్రమ వ్యాపారానికి రెండు డంపులు నిల్వ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం దాడి నిర్వహించి సుమారుగా 30 టన్నుల ఇసుక



డంపులను సీజ్ చేశారు. అక్రమంగా ఇసుకను డంపులు చేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

# పట్టణం లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

## అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

## – పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి



మిర్యాలగూడ, నవంబర్ 14,( ప్రజాజ్యోతి ):



జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించినందుకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడలో విద్యుత్ సంబరాలు ఘనంగా నిర్వహించారు.పిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య,పొదిల శ్రీనివాస్,ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొనగా కాంగ్రెస్ శ్రేణులు భారీగా చేరుకొని రాజీవ్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి రాజీవ్ చౌరస్తాలో బాణా సంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ జరిపి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరినై కాబట్టే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించినారన్నారు.గత ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఉచిత బస్సు,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,రేషన్ కార్డులపంపిణీ,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమా లు చేపడుతూ ప్రజల మన్నలనుపొందిందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాలలో వార్డుల్లో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ షిప్ చేయాలనికోరినారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల భారీ మెజార్టీ తో గెలుపొంది చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు నాగు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య గౌడ్ ,సలీం, ఆరిఫ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, బెజ్జం సాయి, ఉబ్బపెల్లి కాశయ్య,రమేష్ నాయక్, బూడిద సైదులు,సిద్దు నాయక్,కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# దేశగాని నరసింహ చిన్న వయసులో చనిపోవడం బాధాకరం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

నల్గొండ జిల్లా తిప్పర్తి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దేశ గాని నరసింహ చిన్న వయసులో చనిపోవడం బాధాకరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తిప్పర్తి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డర్ అసిస్టెంట్ గా పని చేసే నల్గొండ మండలం, దోమలపల్లి కి చెందిన దేశ గాని నరసింహ రెండు రోజుల క్రితం



తలనొప్పితో ముందుగా నల్గొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో



అనంతరం ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శు క్రవారం ఉదయం మరణించారు. విషయం తెలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం దోమలపల్లి గ్రామానికి వెళ్లి నరసింహ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దేశగాని నరసింహ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ నరసింహ చిన్న వయసులో మరణించడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం తరఫున రావాల్సిన బెనిఫిట్స్ అన్నింటిని త్వరగా వచ్చే విధంగా చేయడమే కాకుండా, కుటుంబంలో అర్హత ఉన్నవారికి ఉద్యోగావకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ పరశురాం, తిప్పర్తి తహసిల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

మోత్కు నవంబర్ 14 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పలు స్కూళ్లలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా పాఠశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. అని మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. పుట్టినరోజునాడే బాలల దినోత్సవం జరుపుకోవడానికి ఒక కారణం అని పిల్లలకు ఉపాధ్యాయులు, గుర్తు చేశారు, కార్యక్రమంలో స్కూల్ టీచర్లు పిల్లలు ఆటపాటలతో సరదాగా గడిపారు.

# నూతన రెవిన్యూ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన ఆర్ డి వో.



నాగారం నవంబర్ 14 ప్రజా జ్యోతి.

నాగారం మండలనికి నూతనంగా మజురైన రెవెన్యూ కార్యాలయ నూతన భవన నిర్మాణ స్థలాన్ని శుక్రవారం ఆర్ డి వో కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.ప్రజల భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పారదర్శకంగా పనిచేయాలి అని అన్నారు. విధి నిర్వహణ లో అలసత్వం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ ఐ బాబా సర్వేయర్ సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

హాలియా,నవంబర్14(ప్రజా జ్యోతి)

బాలల దినోత్సవం సందర్భంగా హాలియాలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వపరిపాలన నిర్వహించుకున్నారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం ఎడవల్లి సుజిత,పాఠశాల ఇంచార్జ్ ఎస్.కె..యాస్మిన్,ఏవో చాపల నరేందర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ




## నేస్తం సొసైటీ అధ్యక్షులు కె. వెంకన్న,

**నల్లగొండ ,నవంబర్ 14 (ప్రజా జ్యోతి )**

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నేస్తం సొసైటీ కార్యాలయంలో హెచ్. ఐ. వి బాధిత చిన్నారులకు, ధాత తాటి మురళి అరుణ గార్ల సహకారం తో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం శ్రీనివాస్ రెడ్డి (రెడ్ క్రాస్ సొసైటీ ), ఎ ఆర్టి డాక్టర్లు డా. హర్ష్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు అందరు నిరుత్సాహానికి గురికాకుండా మందులతో పాటు మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ధైర్యంగా, ఆరోగ్యంగా ఉండాలని మంచి ఉన్నతమైన చదువులు చదువుకొని, భవిష్యత్తు లో మంచి ప్రయోజకులు కావలని కోరారు. జిల్లా వ్యాప్తంగా హెచ్. ఐ వి బాధిత చిన్నారులకు, పెద్దలకు నేస్తం సొసైటీ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముందు, ముందు మా వంతు గా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎ ఆర్టి డాక్టర్లు మాట్లాడుతూ.. ఆ ఆర్టి మందులను క్రమం తప్పకుండా శ్రద్ధగా వేసుకోవాలని,, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో "నేస్తం సొసైటీ" అధ్యక్షులు కె. వెంకన్న, డాటా మేనేజర్ జలీల్,రవి, ఇరుగు మధు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సైదులు, గుర్రం శ్రీనివాస్, రవి మరియు, టి బి అలెర్ట్ ఇండియా సిబ్బంది హెచ్ ఐ వి బాధిత చిన్నారులు మరియు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాతగుట్ట రోడ్డు లో మార్నింగ్ వాక్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**యాదగిరి గుట్ట నవంబర్14(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు..తన స్వగృహం నుండి మెయిన్ రోడ్డు మీదుగా పాతగుట్ట ఆలయం వరకు వాక్ చేస్తూ స్థానిక ప్రజలను కలిశారు.తాజాగా పాతగుట్ట వరకు రోడ్డు పనులను ప్రారంభించగా రోడ్డు వెడల్పు మరియు పలు అంశాలను, సమస్యలను బీర్ల అయిలయ్య ఈ వాక్ లో తెలుసుకున్నారు..పలు సమస్యలను అధికారులకు తెలిపి వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు.ప్రజలంతా రోడ్డు వేడల్పు లో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయం ప్రజాపాలనకు నిదర్శనం - బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే

**యాదగిరి గుట్ట నవంబర్14(ప్రజా జ్యోతి)**

యాదగిరిగుట్ట పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నేతలుజూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న సంబరాలు జరుపుకున్నారు..బీర్ల అయిలయ్య ఈ సంబరాల్లో బ్యాండ్ వాయించి , టపాకాయలు కాల్చారు..ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాల్లో పాల్గొన్నారు. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ విజయం అనేది ప్రజాపాలనకు నిదర్శనమన్నారు..



# లోటస్ టెంపుల్ లో జరుగుతున్న పుష్కర వార్షికోత్సవం లో చండీహెూమం మహపూర్ణహుతి లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**యాదగిరి గుట్ట నవంబర్14 (ప్రజా జ్యోతి)**

యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ మణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరా శక్తి పీఠం లోటస్ టెంపుల్.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ పుష్కర(12 సంవత్సరముల వార్షికోత్సవం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు..శుక్రవారం రోజు రుద్రహెూమం,చండీ సప్తశతిహవనము,మహాబలి నివేదన,మహపూర్ణహుతి,కుంభాభిషేకం,ధ్వజావరోహణము ఋత్విక్ సన్మానం కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# గాంధీజీ లో ఘనంగా బాలల దినోత్సవం

**బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం**

**ట్రస్మా జిల్లా అధ్యక్షుడు: డాక్టర్ కోడి శ్రీనివాసులు**





**చండూరు నవంబర్ 14(ప్రజా జ్యోతి)**

అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. నల్గొండ జిల్లా చండూరు పట్టణ కేంద్రంలో గాంధీజీ విద్యాసంస్థల యందు నవంబర్ 14, జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా శుక్రవారం నాడు జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం,శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచికగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారని, అలాగే మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు, నెహ్రూ కు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటార న్నారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారన్నారు. భారత తపాలా శాఖ ప్రతి సంవత్సరం ఈరోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఎంతో ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధిస్తారన్నారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య,తరుణ్ మాస్టర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు

చౌటుప్పల్, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి ) : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో విజయదుందుభి మోగించి డబుల్ సెంచరీ సీట్లు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బాణాసంచా నువ్వు కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వచ్చే ఏ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలోనైనా ఇదేవిధంగా విజయం సాధించడం జరుగుతుందని, ఈ దేశానికి బిజెపి నాయకత్వం అవసరమని, ఆ అవసరాన్ని దేశ ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని, అందుకే బిజెపి ప్రతి ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, కృష్ణ, పాల్గొన్నారు



# నేటి బాలలే దేశ ప్రగతికి మూలాలు

## బాలల దినోత్సవం సందర్భంగా "ప్రాజెక్టు శుద్ధి" అనే నూతన కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

## చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

**నల్గొండ టౌన్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి)**






బాలల దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పి ముఖ్యతిథిగా హాజరై, చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ.. 'నేటి బాలలే.. దేశ ప్రగతికి మూలాలు'అని అభివృద్ధి లో పరుగులు పెడుతున్న నేటి కంప్యూటర్ యుగంలో పోటీ పడవలసిన వయసులోనే మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ మాదకద్రవ్యాలు సేవించడం ఆరోగ్యంపై ప్రభావితం,సామాజిక అసమానత,ఆర్థికంగా మరియు భవిష్యత్ పై పడే ప్రభావాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తూ పిల్లలకు అవగాహన కల్పించారు. బాల్యం ఎంతో అందమైనదని ఈ పరిస్థితుల్లో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమ శిక్షణ తో చదువుపై దృష్టి సారించాలని తెలుపారు. తల్లితండ్రులు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తమ పిల్లల యొక్క భవిష్యత్తు కార్యాచరణ పై దృష్టి సారించి వారి యొక్క జీవితాల్లో వెలుగులు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా అవసరం ఉన్నదని అన్నారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ పేరుతో అనేకమంది మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువకులను వారిలో పరివర్తన్ కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా ప్రాజెక్టు శుద్ధి అనే నూతన కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు శుద్ధి కార్యక్రమం ద్వారా బాలల దినోత్సవ రోజు నుండి మా పోలీస్ సిబ్బంది, పాఠశాల, కళాశాలలను సందర్శిస్తూ, విద్యార్థులకు మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలుగు అనర్ధాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని, తద్వారా సమాజంలో మెరుగైన యువతను తీర్చిదిద్దే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కె శివరాం రెడ్డి,యస్బి సి.ఐ రాము,వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్సై లచ్చి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ రెడ్డి మరియు పాల్గొన్నారు.

# లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న ఆధ్వర్యంలో

**చండూరు నవంబర్ 14 ( ప్రజా జ్యోతి):**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలో లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో బాల బాలికలు



పాటలు, నాటికలు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. పలు చిన్నారులు నెహ్రూ వేషధారణలో వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నెహ్రు ఈ దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయనకు పిల్లలు అంటే అపారమైన ప్రేమ అని అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, "నేటి బాలలే రేపటి పౌరులు" కావున పిల్లలకు విద్యతో పాటు మన పాఠశాలలో దేశ భక్తిని, సమాజం పట్ల బాధ్యతను నేర్పిస్తునామని అన్నారు. ఈ సందర్భంగా బాలలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కడారి స్వామి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, పరిమళ, చంద్రకళ, రమాదేవి జిని, హసీనా, దివ్య, జ్యోతి, సుబి, సోనాలి, దివ్య, అఖిల, రేణుక, నవీన్ విద్యారర్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అత్యాధునిక ఎక్స్ రే స్కానింగ్ క్యాంపును ప్రారంభించినజిల్లా ఎస్పి

క్షయ నివారణ కేంద్రం సహకారంతో ఆధునిక ఏఐ టెక్నాలజీ

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలలో ఈ మొబైల్ శిబిరలు

ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోండి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్





**నల్గొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి)**

పోలీస్ సిబ్బంది విది నిర్వహణే కాకుండా వారి ఆరోగ్య సంక్షేమం దృష్ట్యా జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులకు జిల్లా క్షయ నివారణ కేంద్రం సహకారంతో ఆధునిక ఏఐ టెక్నాలజీతో కూడిన ఎక్స్- రే స్కానింగ్ మరియు ఇతర వ్యాధుల ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆరోగ్య కేంద్రం నందు ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో రూపొందించిన పరికరాలతో ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈరోజు నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలలో ఈ మొబైల్ శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు.ఈ శిబిరంలో ఛాతి కి సంబంధించిన వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ ఆర్ డి.ఎస్పి శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, డాక్టర్ ప్రదీప్,రవి ప్రసాద్,జమాల్,సూపర్వైజర్ బి.అనిల్ కుమార్, ఎం సైదులు, వెంకటరెడ్డి ,సయాదుద్దీన్, ఇనాయత్ అలీ,లెనిన్ పాల్గొన్నారు.

# వ్యభిచార గృహం పై పోలీసుల దాడి

మిర్యాలగూడ, నవంబర్ 14,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ వన్ టౌన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో జనావాసాల నడుమ గుట్టుచప్పుడు కాకుండా షేక్ ఫాతిమా మరియు రెడ్డబోయిన మణి అలియాస్ సంధ్యలు కలిసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తో శుక్రవారం వన్టౌన్ పోలీసులు ఆ ఇంటి పై దాడి చేయగా నిర్వాహకులతో పాటు ముగ్గురు సెక్స్ వర్కర్స్, ఒక విటుడు దొరికినట్లు ఎస్సై సైదిరెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, 1000 రూపాయల నగదు మరియు నాలుగు నిరోద్ ప్యాకెట్లు స్వాధీన పరుచుకోవడం జరిగినదని. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నట్లు ఎస్ ఐ తెలిపారు . పట్టణంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై సైదిరెడ్డి హెచ్చరించారు.

# ఏకకాలం లో మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఇంటి పై ఏసీబీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

## రూ.63,160 అక్రమ నగదు స్వాదీనం

## అనధికారికంగా ఓ మహిళ పనిచేస్తున్నట్లు గుర్తింపు

## పథకం ప్రకారం సీసీ కెమెరాల వాడకం నిలిపివేయడం ఆరా


## రిజిస్ట్రేషన్ పూర్తయిన పంపిణీ జరగని 19 డాక్యుమెంట్స్ స్వాధీనం

**మిర్యాలగూడ, నవంబర్ 14,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలతో పతాక శీర్షికలకు ఎక్కిన మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ కార్యాలయం పై శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఏకకాలంలో హైదరాబాదులోని సబ్ రిజిస్టర్ బలరాం యాదవ్ ఇంటిపై కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏసీబీ నల్లగొండ డిఎస్పి జగదీష్ చంద్ర, సి ఐ లు వెంకట్రావు, వికాస్, సిబ్బంది ఆధ్వర్యంలో మధ్యాహ్నం మూడు గంటల నుండి



విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మీడియాతో మాట్లాడుతూ అవినీతి నిరోధక శాఖ డిజిపి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అవినీతి ఆరోపణలు అక్రమాలు జరుగుతున్న కార్యాలయాలపై విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా గత కొంతకాలంగా మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ కార్యాలయం పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలలో సబ్ రిజిస్టర్ నిబంధనలకు విరుద్ధంగా డాక్యుమెంట్ రైటర్లతో మీలాఖత్ అయ్యి, అనధికారికంగా కార్యాలయంలో 12 మంది డాక్యుమెంట్ రైటర్స్ అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్స్ తో ఉన్నారన్నారు. అదే కాక అనధికారికంగా ఓ మహిళ ఉద్యోగితో పనులు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆమెను లంచాలు తీసుకునేందుకు ఏర్పాటు చేసినట్లుగా అనుమానిస్తున్నామన్నారు. ఆమె వద్ద 63,160 రూపాయల నగదు దొరికినట్లు చెప్పారు. ఆ సొమ్ముకు సంబంధించిన వివరాలు ఇవి లేకపోవడంతో అవినీతి సొమ్ముగా గుర్తించినట్లు తెలిపారు. కార్యాలయంలో రికార్డులు ఏవి సక్రమంగా నిర్వహించడం లేదని,






కార్యాలయంలో నాలుగు సీసీ కెమెరాలు ఉండగా కేవలం ప్రజలు కూర్చునే వైపు ఒక కెమెరా మాత్రమే పనిచేస్తుందని, ఉద్యోగుల వైపు ఉన్న మూడు కెమెరాలు పనిచేయడం లేదని గుర్తించినట్లు తెలిపారు. తమ అక్రమ తంతు బయటపడకుండా పథకం ప్రకారమే సీసీ కెమెరాలు పనిచేయకుండా నిలిపివేసినట్లుగా వెల్లడైనట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయినప్పటికీ 19 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సదరు వ్యక్తులకు ఇవ్వకుండా కార్యాలయంలోనే తన వద్ద సబ్ రిజిస్టర్ పెట్టుకున్నట్లు బయటపడిందన్నారు. దీనిపై ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడంటూ తెలిపారు. ఇంకా తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయని, గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. సబ్ రిజిస్టర్ పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో హైదరాబాదులోని ఆయన ఇంటిపై కూడా ఏకకాలంలో అవినీతిని నిగ్గు తేల్చేందుకు విస్తృత సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ నిబంధనల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడుతున్నట్లయితే 1 0 6 4 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని, అవినీతి శాఖ అధికారులకు గాని సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# నూతన జిల్లా 5వ అదనపు న్యాయమూర్తిగా కె.వి.రామచంద్రరావు

మిర్యాలగూడ, నవంబర్ 14, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ కోర్టుల సముదాయంలో నూతనంగా జిల్లా ఐదవ అధనపు న్యాయమూర్తిగా కెవి.రామచంద్రరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన న్యాయమూర్తి హైదరాబాద్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా కోర్టు లో పని చేస్తున్న ఎడిజె రాంచందర్ రావు మిర్యాలగూడకు బదిలీ మీద వచ్చారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, కొంక వెంకన్న, పెంటారెడ్డి, మక్తాల రాములు, చెలిమెల పద్మయ్య, ఆర్.భాస్కర్ నాయుడు, కందిబండ శ్రీనివాస్, మేక కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, డి.కిరణ్ ఉన్నారు.



# ఘనంగా జహార్ లాల్ నెహ్రూ జయంతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు





నల్గొండ టౌన్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

దేశాభివృద్ధికి జవహర్ లాల్ నెహ్రూ ఎంతో కృషి చేశారని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. దేశ మొదటి ప్రధాని పండిట్ జహర్ లాల్ జయంతి సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ ప్రాజెక్టు తో పాటు దేశంలో ఎన్నో బహుళార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ అని కొనియాడారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆశాయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ ఆఫీజ్ ఖాన్, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గాదే వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, అల్లి సుభాష్ యాదవ్, బషీర్, గంగుల సైదులు, పిల్లి రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నల్గొండ పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, జహంగీర్ బాబా, పాదం అనిల్ కుమార్,ముజ్జు,పెరిక అంజయ్య, పెరిక చిట్టి, చింతపల్లి గోపాల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

### మునుగోడుఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మునుగోడు ,నవంబర్ 14, (ప్రజా జ్యోతి)

చేనేత అభివృద్ధికి తక్షణమే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేస్తూ తెలంగాణ శాసనమండలి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం శుక్రవారం చేనేత జౌళి శాఖ రాష్ట్ర కమిషనర్ శైలజ రామ అయ్యర్,ను కలసి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు చేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాషకంటి లక్ష్మీనరసయ్య తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాజ్యోతి):జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల కూడ కూడ నందు మహిళా,శిశు ,వికలాంగుల,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలల దినోత్సవం%-%2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ జడ్జి పర్వీన్ కౌసర్ హాజరై పిల్లల హక్కులు,విద్య ప్రాముఖ్యత మరియు బాలల భవిష్యత్తు నిర్మాణంలో సమాజం బాధ్యతలపై విలువైన సూచనలు ఇచ్చారు.జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహా సమాజంలో పిల్లల సంరక్షణ ఇది చాలా సున్నితమైన విషయమని దీనిని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తీసుకొని పిల్లల సంరక్షణకు అందరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు.సి.డబ్ల్యూ.సి చైర్మన్ బి.ఆర్. రమణ రావు పిల్లల రక్షణ, చట్టాల, ప్రభుత్వ సేవలు,వాటి ఉపయోగం గురించి తెలిపారు.సిడిపిఓలు సుబ్బలక్ష్మి మరియు శ్రీవాణి పిల్లల చదువు, సంరక్షణ, ప్రస్తుతకాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై సూచనలు అందించారు.జిల్లా వైద్యాధికారి నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డా.అర్షిత పిల్లల ఆరోగ్యం,పోషణ, సంరక్షణ, అలాగే బాలలపై జరుగుతున్న నేరాలను నిరోధించడానికి అమలులో ఉన్న చట్టాల గురించి వివరించారు.అసిస్టెంట్ కమిషనర్ లేబర్ అరుణ పిల్లల చదువు మరియు వారి శ్రద్ధ మరియు వారి ఆలోచన అనేది చాలా ముఖ్యమని పాఠశాల పిల్లలు చాలా మంచిగా ఉన్నారని మీరందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పినారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్ మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా జిల్లాలో పిల్లల కోసం వున్న సేవలు,వారి సంరక్షణ చట్టాలు శిక్షలు,ఈరోజు బాల్యంలో పిల్లల సమస్యలు వాటి పరిష్కారాలు అంశాలపై పూర్తిగా పిల్లలకి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ





సెక్రెటరీ పర్వీన్ కౌసర్ మరియు గౌరవ అతిథుల చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జె జె బి మెంబర్ మోహన్ రావు,అసిస్టెంట్ ఆఫ్ కమిషనర్ లేబర్ అరుణ,సిడిపిఓలు సుబ్బలక్ష్మి,శ్రీవాణి,శ్రీజ పారిజాత,జిల్లా బాలల పరిరక్షణ రవికుమార్,షీ టీమ్ ఎస్ఐ నలిని,సఖి సెంటర్ అడ్మిన్ హేమలత,హబ్ కోఆర్డినేటర్ చైతన్య, భరోసా సెంట్రీ ఇన్చార్జ్ డి.సి.పి.యు, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సెంటర్ సిబ్బంది, ప్రజా పరిషత్ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు, ,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నాగార్జునసాగర్ నవంబర్ 14 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ,అభిరా మేశ్వర ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ శేషు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిగ్ హెల్ప్ ఫౌండర్ చైర్మన్ (ఎన్ఆర్ఐ),చాంద్ బాషా,పాల్గొన్నారు,ముందుగా భారతరత్న,దేశ మొదటి ప్రధానిగా సేవలందించిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిగ్ హెల్ప్ చైర్మన్ మాట్లాడుతూ,నెహ్రూకి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని మన దేశ సౌభాగ్యం ప్రగతి పిల్లలు చేతిలోనే ఉంటుంది అని అన్నారు,నేటి బాలలే రేపటి పౌరులు అని నినదించారు.నిజానికి మన దేశానికి బాలల దినోత్సవం కావాలనుకున్నప్పుడు ఆలోచించకుండానే నెహ్రూ జన్మదినాన్ని ఎంచుకున్నారన్నారు.ఇలాంటి పవిత్రమైన రోజున అలాంటి మహనీయుడును స్మరించుకోవాలన్నారు.విద్యార్థినీ



విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులుఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా నిర్వహించిన పిల్లల వేషధారణలు వివిధ స్కిట్లు,బాలల గీతాలు అందర్నీ ఎంతో అలరించాయి.ఈ సందర్భంగా బిగ్ హెల్ప్ ఫౌండేషన్ తరపున పాఠశాల15 విద్యార్థులకు విద్య సామాగ్రిని అందజేశారు,ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మంజుల రాందాసు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# డా.రచ్చ యాదగిరి కి జీవన సాఫల్య పురస్కారం

యాదగిరిగుట్ట నవంబర్14(ప్రజా జ్యోతి)

తెలుగు సాహిత్య కళా పీఠం 15వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ పాత్రికేయులు ఎస్ వెంకటనారాయణ సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ ఏనుగుల నర్సింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకులు చేతుల మీదుగా డాక్టర్ రచ్చ యాదగిరి కి జీవన సాఫల్య పురస్కారం ప్రధానం చేశారు ఆధ్యాత్మికంగా వైద్యరంగంలో కవి గా రచయితగా విశేషాసేవలకుగాను రవీంద్ర భారతీ లోజరిగిన కార్యక్రమంలో అవార్డు అందజేశారు తెలుగు సాహిత్య కళా పీఠం కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ చిక్కా దేవదాసు అధ్యక్షులు ఈటల సమ్మన్న సి హెచ్ రవి కిరణ్ పట్టాల అశోక్ తదితరులు పాల్గొని మెమెంటు తో దృశ్యాలువాలతో రచ్చ యాదగిరి లక్ష్మీ బాయి దంపతులకు ఘన సన్మానం చేశారు రచ్చ యాదగిరి మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం చాలా సంతోషంగా ఉందని సమాజంపై



మరింత బాధ్యత పెంచిందని నన్ను గుర్తించి ఈ పురస్కారం ఇచ్చిన తెలుగు సాహిత్య కళా పీఠానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపల్ల సత్తిరెడ్డి, కుర్మిల్ల నరసింహగౌడ్, బైసా దేవదాస, వేలూరు రామారావు, నల్ల ఉపేందర్, తడక యాదగిరి, పుట్టా పాండు రంగయ్య, తుమ్మా సత్యనారాయణ, చిక్కా శంకర్, బతుకమ్మ రాజశేఖర్ రచ్చ అంజయ్య, వంగరి చంద్రకళ,రచ్చ సురేష్, రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పట్టణం లో బీజేపీ అధర్యం లో ర్యాలీ

యాదగిరిగుట్ట నవంబర్14(ప్రజా జ్యోతి) బీహార్ రాష్టం లో బి జె పి గెలుపు సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ%శీ% లో బి జే పి ఆధ్వర్యంలో బాణసంచా వెలిగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ దేశం లో కాంగ్రెస్ పార్టీ ని ఛీ కొట్టారు కేవలం 2 రాష్ట్రాల్లో మాత్రమే అధికారం లో ఉంది బీహార్ లో వచ్చింది కూడా 2 సీట్ లు



కాంగ్రెస్ పార్టీ మతపరమైన రాజకీయాలు చేస్తూ హిందువుల మీద విషం చిమ్మే విధంగా వ్యహరిస్తుంది ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ మీద కనీసం రాహుల్ గాంధీ స్పందించకపోవడం సిగ్గు చేటు కాంగ్రెస్ పార్టీ కనుమరుగైంది అని అన్నారు ఇట్టి కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనువాస్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షులు సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు భోంగిరి శ్యామ్,పట్టణ ప్రధాన కార్యదర్శులు మందోజు నరేష్, జిల్లా భాను చందర్, కార్యదర్శులు ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, దొమ్మాట ప్రభాకర్, పాలుగుల సురేశ్, కోశాధికారి వీరేష్, సీనియర్ నాయకులు , రంగా సత్యం, బందారపు మల్లేష్ దొమ్మాట నరేష్ , అజయ్,శ్రీశైలం , సుధగాని శివ,ప్రశాంత్, దొమ్మాట బాలు, ప్రమోద్, ప్రవీణ్, చందు, సండే ప్రవీణ్, శ్రీకాంత, విజయ్ ఉన్నారు.

# గంజాయి కట్టడికి సర్కిల్ లో గట్టి నిఘా

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం కీలకం

– రూరల్ సి ఐ పి. నాగ దుర్గాప్రసాద్



మిర్యాలగూడ, నవంబర్ 14,( ప్రజాజ్యోతి ): సమాజానికి చేటుగా మారిన గంజాయిని మాదకద్రవ్యాలను కట్టడి చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి కట్టడి చేస్తున్నామని రూరల్ సీఐ పసుపులేటి నాగ దుర్గాప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గతంలో పట్టణాలకి పరిమితమైన గంజాయి మాదకద్రవ్యాల వినియోగం మారుతున్న ఆధునిక పోకడలతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎక్కువైందని, ఈ వ్యవహారాన్ని ముందుగానే గుర్తించి గంజాయి అక్రమ రవాణా వినియోగాన్ని మనకి వేసేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో గట్టినిఘా ఏర్పాటు చేసి కట్టడి చేస్తున్నామన్నారు. ఇప్పటికే సర్కిల్ పరిధిలోని దామరచర్ల మండలంలో 11 మంది, మాడుగుల పల్లి మండలంలో నలుగురు, వేములపల్లి మండలంలో 7గురు, మిర్యాలగూడ మండలంలో 25 మంది గంజాయి వినియోగదారులను గుర్తించి ఆపరేషన్ పరివర్తనలో భాగంగా వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందన్నారు. అక్రమమార్గాలలో గంజాయిని సరఫరా చేస్తున్న నిందితులను పట్టుకుని వారి వద్ద 6.960 కిలోల గంజాయి పట్టుబడి చేసినట్లు తెలిపారు. ఇవే కాకుండా సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా అక్రమ వ్యవహారాలపై పోలీసులకు సమాచారం అందించి తోడ్పడాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచటం జరుగుతుందన్నారు. నేర రహిత సమాజం ను ఏర్పాటు చేసేందుకు ప్రజలు పోలీసులు కలిసికట్టుగా పరిచయాల్సిన అవసరం ఉందన్నారు.

# ఈనాడు కథనంలో వాస్తవం లేదు- టెంపుల్ అధికారులు



యాదగిరిగుట్ట నవంబర్ 14(ప్రజా జ్యోతి):ఈనాడు దినపత్రిక లో 'సంస్కృత గీతం..సమస్యల పీఠం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం. ప్రస్తుతం అభివృద్ధిలో భాగంగా టెంపుల్ సిటీ నందు వేదపాఠశాల నిర్మించబడుచున్నది. ఈ దేవస్థాన సంస్కృత విద్యాపీఠంను కూడా వేదపాఠశాలనకు అనుసందానం చేసి సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వంనకు నివేదించబడును. టెంపుల్ ఈవో ఆదేశాల ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారి, ఇతర అధికారులు పరిశీలన చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.దేవస్థాన సంస్కృత విద్యాపీఠం ఎంతో ప్రాధాన్యం కలిగినది. వేదాధ్యయనం, సంస్కృత విద్యాభివృద్ధి యాదగిరిగుట్ట దేవస్థానం ధ్యేయాలలో ఒకటి. కావున సంస్కృత విద్యాపీఠం మరియు వేదపాఠశాలను ఒకే చోట ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసే క్రమంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అందులో భాగంగా – ఉపయోగించలేకపోయిన టాయిలెట్లు పునరుద్ధరణ, మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాల్లో తక్షణ మరమ్మత్తులు, అదనపు ఫ్యాన్ల ఏర్పాటు, శుభ్రత, హైజీన్ పై ప్రత్యేక దృష్టి, సేఫ్టీ సంబంధిత లోపాల పరిష్కారం వంటి చర్యలు చేపట్టబడ్డాయి. మరిన్ని అవసరమైన సవరణలు, శాశ్వత మార్పులు, విద్యార్థుల సౌకర్యాల కోసం ఇంజినీరింగ్ విభాగానికి ఆదేశాలు ఇవ్వబడినవి. దేవస్థానం ఎల్లప్పుడూ సంస్కృత పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. విద్యార్థుల శ్రేయస్సు కోసం కావాల్సిన సదుపాయాలు, భవనాలు, అధ్యయన సామగ్రి, వసతులు అందించడంలో గరుడా ట్రస్ట్ ద్వారా కూడా పూర్తి స్థాయిలో సహాయం అందించబడును.

# సెయింట్ జోసెఫ్ పాఠశాల ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

నాగార్జునసాగర్ నవంబర్ 14 ప్రజా జ్యోతి

హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శుక్రవారం భాలలదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల యాజమాన్యం వారు విద్యార్థులకు సాంస్కృతిక,మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అంతేగాక ప్రతిభా విద్యార్థులకు విద్యార్థు లందరినీ ప్రోత్సహించే విధంగా పాఠశాల యందు ప్రతి నెలా ఏర్పాటుచేసే క్విజ్, మొదలగు పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను




అందచేసి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లలితా,సిస్టర్ మధీన,సిస్టర్ శాంతి,ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వన సమారాధన

హుజూర్ నగర్ నవంబర్ 14( ప్రజా జ్యోతి)



హుజూర్ నగర్ కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లక్కవరం రోడ్ లో ఉన్న కోట లక్ష్మీ నరసింహారావు తోటలో మండల కమ్మ కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు . మహిళలు గణపతి పూజ ,శివ పార్వతులకు , ఉసిరి చెట్టుకు పూజలు చేసారు. చిన్నారులకు ఆటలపోటీలు , మహిళలకు సాంస్కృతిక, వినోద కార్యక్రమములు నిర్వహించారు . ఆటల పాటల ప్రదర్శనలో ప్రతిభ కనపరిచిన వారికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న కోట సూర్యాప్రకాశరావు, అట్లూరి హరిబాబు, డాక్టర్ రావూరి శివ ప్రసాద్, డాక్టర్ సునీల్ ల ను ఘనంగా సన్మానించారు .అనంతరం సామూహిక వనభోజన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భ్మగా పలువురు మాట్లాడుతూ ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహభావాలకు కార్తీక మాస వనభోజన మహెూత్సవాలు ప్రతీకలని... సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు.కార్యక్రమము లో కోటా లక్ష్మి నర్సింహా రావు,కోట హరి ప్రసాద్, శాఖమూరి రవి, చిరుమామిళ్ల సుధీర్,పోనుగుపాటి వెంకటేశ్వరరావు, వల్లంశెట్ల మట్టపల్లి రావు ,బాలకృష్ణ , పొనుగుపాటి అశోక్ ,చిన్నం సురేష్ ,చిన్నం శ్రీనివాస్, పెందుర్తి భాస్కర్ ,దనాల ప్రసాద్ కమిటీ సభ్యులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

